ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము

సంక్షిప్తి

ఖైదీలు – **కేంద్ర కారాగారం, కడప, వై.ఎస్.ఆర్ జిల్లా – పటాస్ లియాఖత్ అలీఖాస్ S/o ఖాదర్ అలీ ఖాస్ , ఖైదీ నెంబర్. 9709** – పెరోలు (15) రోజులు పొడగింపు - ఉత్తర్వుల మంజూరు చేయడమైనది.

ఆంతరంగిక (పెరోలు & హెచ్ ఆర్ సి) శాఖ

జి.ఓ.ఆర్.టి.నెంబర్.182 **తేది: 04.03.2022**

ఈ క్రింది వాటిని చూడండి:-

1. ప్రభుత్వ జి.ఓ.ఆర్.టి.నెంబర్.20, **ఆం**తరంగిక (పెరోలు & హెచ్ ఆర్ సి) శాఖ, తేదీ:11.01.2022.
2. ప్రభుత్వ జి.ఓ.ఆర్.టి.నెంబర్.162, **ఆం**తరంగిక (పెరోలు & హెచ్ ఆర్ సి) శాఖ, తేదీ:17.02.2022.
3. **పటాస్ లియాఖత్ అలీఖాస్ S/o ఖాదర్ అలీ ఖాస్ , ఖైదీ నెంబర్. 9709, కేంద్ర కారాగారం, కడప** వారి యొక్క ధరఖాస్తును శ్రీ గుమ్మనూరు జయరాం , కార్మిక శాఖ మంత్రివర్యులు ,ఆంధ్ర ప్రదేశ్ వారి ద్వార, తేదీ: 25.02.2022.

-000-

ఉత్తరువు :-

1973, క్రిమినలు ప్రొసీజరు కోడు (1974లో 2వ కేంద్ర చట్టం) లోని 432వ విభాగం ద్వారా లభ్యమైన అధికారాలను పురస్కరించుకొని ప్రభుత్వ ప్రత్యేక కేసుగా భావించి **ఏ.పి.ప్రిజన్స్ రూల్స్, 1981లోని రూల్ 17 మరియు రూల్ 21 ని సడలిస్తూ, కేంద్ర కారాగారం, కడప, వై.ఎస్.ఆర్ జిల్లా** జైలులో వుంచిన **పటాస్ లియాఖత్ అలీఖాస్ S/o ఖాదర్ అలీ ఖాస్, ఖైదీ నెంబర్. 9709**, శిక్ష పడిన ఖైదీకి అమలు చేయాల్సిన శిక్షను పైన పేర్కొన్న **జి.ఓ.ఆర్.టి. నెంబర్.162, ఆంతరంగిక (పెరోలు & హెచ్ ఆర్ సి) శాఖ, తేదీ: 17.02.2022** లో మంజూరయిన పెరోలు కాలం ముగిసిన తేదీ నుండి మరి కొంత కాలం అనగా **06.03.2022 నుండి 20.03.2022** వరకు అమలు కాకుండా ఇందుమూలంగా నిలుపుదల చేయడమయినది **మరియు తదుపరి పెరోలు పొడగింపు ఉత్తర్వులు ఇవ్వబడవు.** ఈ నిలుపుదల ఆయన మీద ఎలాంటి ప్రతికూల నివేదిక లేకుండా వుండడం, తదితర మామూలు నిబంధనలకు లోబడివుండాలి. గడువు తేదీనాడు ఆయన కారాగారానికి రిపోర్టు చేయవలసినదిగా ఆదేశించడమైనది.

2. పై ఖైదీ, గడువు తేదీనాడు కారాగారానికి వచ్చి తనకు తాను లొంగిపోనియెడల, ఆయనను అరెస్టుచేసి కారాగారానికి పంపవలసినదిగా **సూపరింటెండెంటు ఆఫ్ పోలీసు, కర్నూలు జిల్లా వారిని** ఆదేశించడమైనది.

(ఆంధ్ర ప్రదేశ్ గవర్నరు ఉత్తరువు క్రింద, వారి పేరిట)

కుమార్ విశ్వజిత్

ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి

ఈ క్రింది వారికి:-

సూపరింటెండెంటు ఆఫ్ జైల్స్, కేంద్ర కారాగారం, కడప, వై.ఎస్.ఆర్ జిల్లా.

సూపరింటెండెంటు ఆఫ్ పోలీసు, కర్నూలు జిల్లా.

జిల్లా ప్రొబేషను అధికారి, ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం, బాలల సంక్షేమం, సంస్కరణలు, సర్వీసులు మరియు వీధి బాలల సంక్షేమ శాఖ, కర్నూలు జిల్లా

జైళ్ళ మరియు సంస్కరణ సేవల డైరెక్టర్ జనరల్, గులాబి తోట, దుర్గాపురం, విజయవాడ , కృష్ణా జిల్లా, ఆంధ్ర ప్రదేశ్.

నకలు ప్రతి : పటాస్ లియాఖత్ అలీఖాస్ , ఖైదీ నెంబర్. 9709, డోర్.నెంబర్ 62/67, మున్సిఫ్ కోర్ట్ వద్ద, చిదంబర స్ట్రీట్ , కర్నూలు టౌన్, కర్నూలు జిల్లా.

// ఉత్తరువు ద్వారా పంపడమైనది //

SC/ST

విభాగాధికారి 4/3